# 59. నేశ నాయనారు

నేశ నాయనారు కంసిలి నివాసస్తుడు. సాలై కుటుంబములో జన్మించాడు. శివుడన్నా శివభక్తులన్నా ఈయనకు పరమ ఇష్టము. ఎల్లప్పుడూ పరమశివుని చరణాలపైననే నేశనాయనారు దృష్టివుండేది. నాలుక నిరంతరము పంచాక్షరినే ఉచ్ఛరించేది. భక్తుల సేవలలో ఆయన కరచరణాలు నిమగ్నమై యుండేవి. ఈ త్రిగుణాలు ఆయనకు శివ సాయుజ్యాన్ని అనుగ్రహించాడు.

ఈయన జీవితము దైవనామమహాత్మ్యమును ప్రస్ఫుటము చేస్తుంది. సిరపుల్లి నాయనారు రాత్రింబగళ్లు నిరంతర పంచాక్షరి జపంచేసేవాడని చూచాము. నిరంతర స్మరణలో నేశనాయనారు గూడ గడిపే వాడు. ఈ పద్ధతి ఇలా వుంటుంది. ప్రొద్దున్న నిదురనుంచి లేవగానే ఒక అర్థగంట సేపు కూర్చొని పంచాక్షరి మంత్రజపము చేయండి. ఈ వరవడి ఆగకుండ యుండుటకు పనిచేస్తున్నప్పుడు గూడ ప్రతిగంటకు ఒక్క తూరి ఆగి జపముకొన సాగించండి మంత్రోచ్ఛారణ చేయునంత సేపు భగవంతుని దర్శిస్తున్నట్లు భావించండి. ఈ విధమైన సాధన మీకు సహజమైతే - మీరు పనిచేస్తున్నా, కూర్చున్నా, నించున్నా, నిద్రిస్తున్నా -మీ మనస్సు మంత్రజపము చేస్తూనే వుంటుంది.

ఈ జపయోగంతోపాటు నాయనారు యోగమమైక్యత గూడ సాధన చేశాడు. దైవం గూర్చి తపించాడు. దైవం కోసం పనిచేశాడు. దైవం ఎడల నిరతిశయభక్తిని చూపాడు. దైవాన్ని అపరిమితంగా ప్రేమించాడు.